*Issued on*-2-11-1959.

Volume IX

No. 3

12th August, 1959.

(Wednesday)

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

**Part I—Questions and Answers.**

## CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | 99 to 148 |

Printed by the Hyderabad Bulletin Press, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad—A P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

*(Part I—Questions and Answers)*

## OFFICIAL REPORT

---

*Fourteenth day of the Ninth Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 12th August, 1959.*

The House met at Half-Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS:

*HYDERABAD TANNERIES LIMITED.*

261—

*351 Q.—*Sri S. Kasi Reddy (Put by Sri M. Nagi Reddy):* Will hon. the Chief Minister be pleased to state:

(a) when the Hyderabad Tanneries Ltd., was established;

(b) the initial share capital of the said firm;

(c) whether it is a fact that it was closed recently; and

(d) if so, the reasons therefor?

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy):*

(a) In the year 1943.

(b) Authorised Capital:

100,000 ordinary shares of O.S. Rs. 50/- each IG. Rs. 42,85,714.

**Issued & Subscribed Capital:**
**30,000 ordinary shares of**
**O.S. Rs. 50/- each** **IG. Rs. 12,85,714**

**Called & Paid-up Capital:**
**30,000 ordinary shares of**
**O.S. Rs. 50/- each**

**O.S. Rs. 40/- Called Up 10,28,671**
**Less Calls in arrears, 2,32,774**
**IG. Rs. 7,95,797**

**(c) Yes.**

**(d) Accumulated financial losses totalling over Rs. 6 lakhs have led the Company into voluntary liquidation.**

**శ్రీ యమ్. నాగిరెడ్డి:**— 6 లక్షల రూపాయలు నష్టం వచ్చింది కనుక మూసివేశారని ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఈ నష్టము ఏ కారణాల వల్ల వచ్చిందో, ఎన్ని సంవత్సరాలలో వచ్చిందో చెప్పగలరా?

**శ్రీ ఎన్. సంజీవరెడ్డి:**— 'ధరలు పెరగటం వల్ల' అని కంపెనీవారు చెప్పారు. అది ప్రైవేటు కంపెనీ కనుక రహస్యమైన కారణా లేవైనా వున్నాయేమో ప్రభుత్వానికి తెలియదు. మనం అప్పు ఇచ్చాము మరల questions అడగకుండా సభ్యులకు ఆ వివరాన్ని అందజేస్తాను.

**Government assistance of Rs. 5,14,285 as loan.**

ఆ అప్పును వసూలు చేయటానికి ప్రయత్నిస్తున్నాము. 'అసలు' కాని, వడ్డీ కాని ఇంతవరకు వారు ఏమీ ఇవ్వలేదు. Last year press చేస్తే, liquidation కు వచ్చింది.

**శ్రీ బసవమానయ్య (ఆందోల్):**— వారినుండి ప్రభుత్వం 8,4 లక్షల గోగ్రెల కంట్రాక్టుచేసి, ఆ కంట్రాక్టు ప్రకారం తీసికోలేదు కనుక ఆ నష్టం వచ్చిందని చెబుతున్నారు. అది నిజమేనా?

**మిస్టర్ స్పీకర్:**— బజారులో చెప్పుకొనే మాటలు ఇక్కడ పనికిరావు. పేపరుపైన ఏవైనా particulars వుంటే అడగండి. లేకపోతే కూర్చోండి.

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగారం):- వారింతవరకు దమ్మిడి కూడా ఇవ్వలేదని, దానిని వసూలుచేయటానికి ప్రయత్నిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఏ చర్యలు తీసికొని వసూలు చేస్తారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- అది liquidation కు పోయింది. Liquidator ను appoint చేశారు. అతని స్వాధీనంలో ఆస్తి వుంది. మనము ఇచ్చిన అప్పుక్రింద ఎంత వస్తుందో నేను చెప్పలేను.

శ్రీ ఎస్. వి. కె ప్రసాద్ (చెన్నూరు):-ప్రభుత్వం ఎక్కువ మొత్తాన్ని అప్పు ఇచ్చినప్పుడు, liquidation దశకు వచ్చేవరకు ఎందుకు పూరుకొన్నది? ముందే తగు జాగ్రత్త ఎందుకు తీసుకోలేదు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- 'తగు జాగ్రత్త' అనేదానికి ఎంతయినా వ్యాఖ్యానం చేయవచ్చు. ఒకరి దృష్టిలో ఒకపని తగుజాగ్రత్త అయితే యింకొకరి దృష్టిలో యింకోటి అవుతుంది. తీసుకోవలసిన చర్యలు తీసికొంటూనే ఉన్నాము.

శ్రీ జి యల్లమందారెడ్డి (కనిగిరి):- అప్పు ఇచ్చిన పిదప ఫలానా అన్ని instalments లోగా రాబట్టుకోవాలనే time పెట్టారా? పెడితే ఆ time లోపల ఎందుకు వసూలుచేసుకోలేదు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:-ఒక time ను పెట్టారు. ఆ time లోపల ఇవ్వకపోతే notice ఇవ్వాలి. ఆ తరువాత కోర్టులో దావా వేయాలి. చట్టప్రకారంగా, step by step పోవాలి కాని అప్పువుంది కాబట్టి వెంటనే ఆక్రమించుకోనే అధికారం మనకు లేదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి:- ఇన్ని instalments లోపల చెల్లించాలని చెప్పినపుడు ఒక్క instalment కూడా కట్టనప్పుడు వెంటనే చర్యతీసికోవటంలో ఆలస్యం ఎందుకు అయింది?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:-ఒకలక్ష 25 వేలు చొప్పున ఇవ్వాలని ఉంది. ఆ instalmentను ఇవ్వడం వాయిదా వేస్తూ time extension అడుగుతారు. Work లేదు, నష్టం వస్తోంది కనుక time extension కావాలని అడుగుతారు. 1957లో ఎక్కువగా press చేయటంవల్ల 1958 లో liquidation కు పోయింది.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—Liquidation కు పోయిన పిదప దాని ఆస్తి ఎంత వున్నదో అంచనా వేశారా? గవర్నమెంటుకు ఇవ్వవలసిన 6 లక్షలు ఇచ్చిన పిదప మిగిలినది ownerకు ఇస్తారా లేక నష్టంలో గవర్నమెంటుకు ఇవ్వవలసిన డబ్బులోకూడా వాటా ఉంటుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ఎవరి స్థితి ఎలా వుంటుందో, ఎవరు చెప్ప గలరు? బాగా బ్రతుకుతున్న రోజుల్లో 10 రు ల ఆస్తి 25 రు.ల ఆస్తి మాదిరిగా కనిపిస్తుంది. బ్రతుకుచెడిన రోజుల్లో 10 రు ల ఆస్తి ఒక్క రూపాయి విలువ కూడా చేయదు. Work జరుగుతుంటే, business లో reputation వల్ల మంచి ధర కన్పిస్తుంది. Reputation పడిపోయిన తర్వాత every thing collapses. అది ఎంత వుంటుందో liquidator చెప్పాలి కాని, నేను చెప్ప లేను.

## OFFICIAL LANGUAGE COMMISSION'S REPORT.

262—

*507 Q.— *Sri B. Srirama Murthy* [*Put by Sri Vavilala Gopalakrishnaiah*] (*Sattenapalli*)

Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government proposed the printing of Official Language Commission's Report in the language of this State; and

(b) if so, when it will be completed?

*Sri N. Sanjeeva Reddy*: (a) The Central Government is getting the Official Language Commission Report published in the various languages of India. This State has been entrusted by the Government of India to get the report translated and published in Telugu, ths entire expenditure being borne by the Centre.

(b) The Telugu version of the report is under print and it will be ready in a couple of months.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - దానితోపాటు పార్లమెంటు కమిటి రిపోర్టు కూడ వుంది. ఆ కమిటి రిపోర్టుకూడ కలిపి ఇచ్చే ఆలోచన వుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- వారడిగిన రిపోర్టు గురించి చెప్పాను. దానిని గురించి వివరాలు కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— దానికి, దీనికి అనుబంధం వుంది.

(No reply.)

### CORRUPTION CASES AGAINST GOVERNMENT EMPLOYEES.

263—

**513 Q.— Sri B. Srirama Murthy [put by Sri B. Appa Rao,] (Anakapalli)*

Will hon. the Chief Minister be pleased to state:

(a) whether any cases of corruption against employees of Government were detected during 1957-58 and 1958-59;

(b) if so, the number in each Department; and

(c) whether the proceedings were launched against them and with what result?

*Sri N. Sanjeeva Reddy:* The information is being collected and will be placed on the Table of the House as early as possible.

ఇది అన్ని డిపార్టుమెంటులకు సంబంధించింది కనుక అన్నిటిను డి తెప్పించాలి.

శ్రీ సి. వి. తిమ్మారెడ్డి (సిరివేల్):— అవినీతిపరులే ఇతరులను ఎక్కువగా విమర్శిస్తూ వుంటారు. వారి తప్పిదాలను కప్పిపుచ్చుకోటానికి ఇతరులపై అపనిందలు వేయటం వారికి పరిపాటి అయింది. అటువంటివారిని watch చేయటానికి........

మిస్టర్ స్పీకర్:— ప్రక్కవాడితో ఏమి మాట్లాడుతున్నాడో చూడటానికి రహస్య పోలీసులను వేస్తారా? It is not a practical thing.

శ్రీ బి. ఎల్లారెడ్డి — Critical గా వున్న ఉద్యోగస్థులపై నిఘా వుంచాలని వారు చెబుతున్నారు.

*Mr. Speaker* - Don't interfere with their private lives.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డి — వారి తప్పులను కప్పిపుచ్చుకొనటానికి యింకొకరిమీద తప్పులు త్రోసేవారు లేకపోలేదు. అటువంటి వారిపై ఏమి చర్య తీసుకొంటారు?

మిస్టర్ స్పీకర్ :— కలియుగం నుండి త్రేతాయుగంలోకి వెళ్లినప్పుడు చూదాము.

శ్రీ బసవ మానయ్య.— ఎవరెవరు అవినీతిగా ప్రవర్తిస్తున్నారో పరిశీలించటానికి ప్రత్యేకంగా ఒక ఆఫీసు వుంది. ఆ ఆఫీసు ఎంతమందిని పట్టుకొన్నదో, ఎంతమంది శిక్షింపబడినారో ప్రచురిస్తే బాగుంటుంది కదా! అలా ప్రచురిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ :— ఈ సంవత్సరాలలోని కేసులను publish చేస్తున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ప్రతి సంవత్సరము publish చేస్తున్నారు. Administrative report లో వుంటుంది. Papers లో వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :— "ఆంధ్రప్రదేశ్" లో కూడా వేస్తున్నారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— అవును. వేస్తున్నారు.

శ్రీ బసవ మానయ్య.— అధ్యక్షా, ఎవ్వరినికూడా శిక్షించినట్లుగా పేపర్లలో వచ్చినట్లు ఎక్కడా కన్పించలేదు. ఆ ప్రకటనలు సరిగా జరిగేటట్లు చేస్తారా?

(No answer)

శ్రీ బి. అప్పారావు:— అధ్యక్షా, ఢిల్లీ పార్లమెంటులో సభ్యులు అడిగే ప్రశ్నల ఫలితముగ కేంద్రప్రభుత్వమువారు తీసుకుంటున్న చర్యలు ఎప్పటికప్పుడు సభ్యులకు తెలియజేస్తున్నారు. ఆ విధముగ ఇక్కడకూడ ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలు సభ్యులకు తెలియజేస్తే, ఆలాంటివారు ఎవరో సభ్యులకు తెలుస్తుంది గనుక, ఆ విధముగా చేస్తారా?

మిస్టర్ స్పీకర్:—శాసనసభ సమావేశమైనప్పుడల్లానా? అది ఎట్లా తెలియ జేయడానికి వీలు అవుతుంది?

శ్రీ బి. అప్పారావు - శాసనసభ సమావేశమైనప్పుడల్లా కాదండి.

మిస్టర్ స్పీకర్:— లేకపోతే, శాసనసభ లేనప్పుడా?

శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు) — శాసనసభలో ప్రశ్న వచ్చింది గనుక, మంత్రిగారుకూడ దీనికి అంగీకరించారు గనుక, corruption cases ఎక్కడెక్కడ, ఏఏ departments లో, ఎవరెవరిమీద ఏమేమి కేసులు ఉన్నవో, అన్ని departments నుంచి information సేకరించి అందజేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— దీనికి ప్రత్యేకప్రశ్న వేస్తేగాని చెప్పలేను.

ఒక గౌ॥ సభ్యుడు:- Corruption కు సంబంధించిన కేసులు ఇప్పుడు ఏమైనా pending లో ఉన్నవా? ఉంటే ఎన్ని ఉన్నవి?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి - దీనికి ప్రత్యేక ప్రశ్న కావాలని చెప్పాను.

శ్రీ షేక్ మౌలాసాహెబు (ఉదయగిరి):- అధ్యక్షా, రాబోవు కొద్ది కాలములో సమితులు, జిల్లా పరిషత్తులు వగైరాలు ఏర్పడబోతున్నవి. అవినీతి నిర్మూలనకు చర్యలు తీసుకునే అవకాశము వాటికి ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచి స్తుందా?

(No answer)

*QUIT WORK DAY OF THE N.G Os.*

264—

*918-A Q.— *Sri S. Jagannadham (Put by Sri Vavilala Gopalakrishnaiah)*:

**Will hon. the Chief Minister be pleased to state:**

**whether it is a fact that N.G.Os. who did not participate in "Quit Work Day" have been granted one increment?**

Sri N. Sanjeeva Reddy: Yes, Sir.

శ్రీ ఎస్. జగన్నాథం [నరసన్నపేట]:— అధ్యక్షా, ఎంత ఇచ్చారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- ఈ విషయమును గురించి ఇదివరకు ఎన్నోసార్లు పబ్లిషు చేశాము. ఇదేమి క్రొత్త విషయము కాదు. Abhoc advance increment for a period of one year without cumulative effect.

శ్రీ జి. యల్లమందారెడ్డి :— అధ్యక్షా, ఈ increment కొంతమందికి ఇవ్వడం, కొంతమందికి ఇవ్వక పోవడ మనేది discriminatory attitude క్రిందికి వస్తుందని ప్రభుత్వం గుర్తిస్తున్నదా? ఇది సరైన పద్ధతి కాదని భావించు చున్నదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- నూటికినూరుపాళ్లు సరైనదనే భావిస్తున్నది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ [ఖమ్మం—జనరల్] అయితే, ఈ increment ను వారు accept చేశారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- తీసుకోదగినవారు తీసుకునే ఉంటారనుకుంటాను. తీసుకోలేదని మాత్రం ఇంతవరకు ప్రభుత్వముదృష్టికి రాలేదు. కాని కొంతమంది, అది ఇస్తే దానిని Nehru Fundకు కట్టుతామని అన్నారని తెలిసింది. ఇస్తే మంచిదే. అదికూడ ఒక విధముగ దేశసేవ చేసినట్లేగదా! ఆ విధముగ చేసినవారిని నేను తప్పకుండా అభినందిస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:- అయితే ఇంతవరకు ఎంతమంది పుచ్చుకున్నారో చెప్పగలరా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- దీనికి ప్రత్యేక ప్రశ్న వేస్తేం information తెప్పించి చెబుతాను.

శ్రీ జి. యల్లమందారెడ్డి :- అధ్యక్షా, ఇందులో కొంతమంది loyal అని, కొంతమంది disloyal అని అన్నారు. వారైన 10 per cent అయినా ప్రభుత్వానికి loyalగా ఉన్నారనే ప్రభుత్వం భావిస్తున్నదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- Disloyal అని ఎక్కడను చెప్పలేదు. ఈ వ్యాఖ్యానము శ్రీ యల్లమందారెడ్డిగారిదే కావచ్చు. ఎవరైనా కొందరు మంచిపని చేశారంటే, మిగిలిన వారందరు disloyal అనా? శ్రీ యల్లమందారెడ్డిగారు చాలా మంచివారు అనిఅంటే, మిగతా 300 మందికూడ చెడ్డవారని కాదు. కాబట్టి అలాంటి presumption correct కాదు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి - అధ్యక్షా, నిజమే. ప్రభుత్వోద్యోగస్థులు ఆఫీసులకు వెళ్లితే, వారు మాత్రమే loyal అని అర్థము వస్తున్నది. అదే accepted fact అన్నమాట. అందువల్ల అలాంటివారే loyal అనే అర్థము వస్తున్నది గనుక, దానిని మార్చటానికి యిప్పటికయినా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- ఏమాత్రము అవకాశము లేదు. ఒకరు మంచివారు అంటే, ఇంకొకరు చెడ్డవారన్న అర్థము ఎక్కడను లేదు. ఒకరు మంచివారుగా ఉంటే, మిగిలినవారు చెడ్డవారవుతారా? కాకపోతే అందులో కొంతమంది కొద్దిగా పొరపాటు చేసిఉండవచ్చు. అదిగూడ ఒకగంటో, రెండు గంటలో చేసి ఉండవచ్చు. అంతమాత్రముచేత వారిని పూర్తిగా condemn చేశామని కాదు. వారు అనాడు కొద్దిగా పొరపాటు చేశారు. వీరు చేయలేదు. అంతేకాని, ఆఫీసుకుపోనివారు అందరుకూడ disloyal అనికాదు. వారు ఆనాడు ఏదో కొంచెము సేపు పొరబాటు చేశారని, వారిమీద పర్మనెంటుగా ఉండేటట్లు ఒక ముద్ర వేయవలసిన పనిలేదు.

శ్రీ యల్. లక్ష్మణదాసు [పాతపట్టణం - జనరల్] :- అధ్యక్షా, factories లో పనిచేసే కార్మికుల మాదిరిగా ప్రభుత్వోద్యోగులు కూడ strike చేయడమనేది ప్రభుత్వ పరిపాలనకు ఆటంకముగ ఉంటుంది గనుక, వారు ఈ విధముగ చేయకుండా, దానికి అవకాశమే లేకుండా చేయటానికి ప్రభుత్వం ఏమైనా మార్గాలు ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- చేయవచ్చును గాని, ఇకమీద వారిలో శాంతి వాతావరణము ఏర్పడుతుందనే ఆశిస్తున్నాను. ఇకమీదట అట్లాంటివి జరగవని అనుకుంటున్నాను. Cabinet Sub-committee నిర్ణయంద్వారా వారికి scales of pay లోను, జీతాలలోను అభివృద్ధి కలుగుతున్నది గనుక, అలాంటి భావాలు నూటికి తొంభైపాళ్లు తగ్గిపోయినవని, అలాంటి అవకాశములు ఉండవని భావిస్తున్నాను. ప్రభుత్వము యొక్క ప్రణాళికల నిర్వహణలో నున్న కార్య

క్రమాలలోను వారు తోడ్పడుతారని నాకు విశ్వాసము ఉన్నది. ప్రస్తుతము నిరోధక పరిస్థితులు లేవు గనుక, అలాంటి ఆలోచన అవసరము లేదని అనుకుంటాను

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు):— ఉద్యోగస్థులు Quit Work Day ఉద్యమములో పాల్గొన్న వారికి ఇవ్వలేదు. అది observe చేయనివారికి ఇచ్చారు. దీనివల్ల వారిలో కొంతవరకు విభేదాలు రావటానికి అవకాశం ఏర్పడుతుంది. అలాంటి విభేదాలు లేకుండా చేయటానికి అవకాశము ఉన్నదా? Administration point of view లో మంచిది కాదు కనుక అలాంటి విభేదములు రాకుండా చేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- విభేదాలు రావడము అనేది ఉద్యోగస్థులలోనే కాదు. శాసన సభ్యులలోకూడా వస్తూఉంటాయి. శాసనసభ్యులుకూడ ఒక రోజు ఒకచోట కూర్చుంటారు. ఇంకొకరోజున ఇంకొకచోట కూర్చుంటూ ఉంటారు. ఇలాంటివి సాధారణముగ జరుగుతూ ఉంటాయి. అంతమాత్రముచేత పెద్ద ప్రమాదం ఉంటుందని అనుకోనక్కరలేదు. ఏదో వచ్చినవారు వస్తూంటారు. పోయేవారు పోతారు, అందువల్ల అది ప్రమాదకరమని ఆలోచించవలసిన విషయము కాదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— అధ్యక్షా, ఉద్యోగులలో వారిలో వారికి విభేదాలు కలిగించే పద్ధతికంటే వారితో తరచుగ మాట్లాడి ఏదైనా చేయకూడదా?

మిస్టర్ స్పీకర్ :— అంటే, వారందరు ఏకమై, కట్టుకట్టేటట్లు encourage చేయమనా మీ ఉద్దేశ్యం?

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:- Encourage చేయమని చెప్పడంలేదండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- ఇక అంతకంటే better గా నేను చెప్పలేను.

*Mr. Speaker*:- The Government will also have its own policy to encourage people. దానికి వ్యతిరేకముగ ఉన్నవారికి, ఇది ఒకవిధమైన punishment.

శ్రీ బి. ఎల్లారెడ్డి - ఉద్యోగస్థులలో ఇదివరకు ఆంధ్ర అని, తెలంగాణా అని విభేదాలు ఉండేవి Emotional integration జరగటానికి మనము అందరము కృషిచేయాలిగదా! ఇప్పుడు యీవిధంగా Government ఒకరికి ఇవ్వడము ఇంకొకరికి ఇవ్వకపోవడము జరిగింది. దానివల్ల తెలంగాణా వారికి ఒక increment, యింకా ఇతర సౌకర్యాలు ఏర్పరిచారు అనుకోండి. అయితే Quit Work Day ఉద్యమములో పాల్గొన్నవారు అటువారుఉన్నారు ఇటువారు ఉన్నారు. ప్రభుత్వం Ad hoc increment కొందరికి ఇవ్వడము, కొందరికి ఇవ్వకపోవడము జరగడమువల్ల వారిలో వారికి విభేదాలకు కారణము అవుతున్నది. అలాంటి discrimination చూపడమువల్ల ఆంధ్ర తెలంగాణా విభేదాలువచ్చి చెడు వాతావరణము ఏర్పడింది. ఇది పోవటానికి, increment అందనివారికికూడ ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి - ఇందులో discrimination చూపడము అనేది ఏమీ లేదు అసలు అలాంటి presumption యే wrong అని అంటున్నాను. ఇందులో ఆంధ్ర, తెలంగాణా అని discrimination చూపించినట్లు మాట్లాడితే ఎట్లా? జిల్లాలలో కొంతమంది వచ్చారు. కొంతమంది రాలేదు. వచ్చినవారు చాలామంది తెలంగాణావారే ఇప్పుడు discrimination చూపించారని శ్రీ ఎల్లారెడ్డిగారు అనడంతప్ప మరెవ్వరు అనడములేదు. దయచేసి అలాంటి వాతావరణము create చేయవద్దని మీద్వారా ఎల్లారెడ్డిగారిని ప్రార్థిస్తున్నాను

శ్రీ బి. ఎల్లారెడ్డి — అధ్యక్షా, అది కాదండి. Telangana N.G.Os Association అధ్యక్షుడు అప్పుడు ప్రకటించారు. (Interruption).

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.- ఎల్లారెడ్డిగారు చెప్పినది నాకు బాగా అర్థము కాలేదు. ఈ increment ఆంధ్రులని, తెలంగాణావారని విభేదాలు పెట్టుకుని ఇవ్వలేదు. Quit Work Day నాడు ఆఫీసులు attend అయినవారు ఎవరైనాసరే వారికి ఇచ్చాము రానివారికి ఇవ్వలేదు. In spite of the resolution, ఆంధ్ర సెక్షనునుంచి కూడ కొంతమంది ఆఫీసుకు రాలేదు. ఇప్పుడు ఆంధ్ర అని, తెలంగాణా అని విభేదాలు, hatred create చేస్తూ, ఆనాడు ఆఫీసుకు రానటువంటివారికి లేదు అని ఆ దృష్టితో ప్రభుత్వం grant చేయలేదు. కొంతమంది తెలంగాణావారుకూడా వచ్చారు; కొంతమంది ఆంధ్రులు రాలేదు. విభేదాలు కల్పించే దృష్టి పెట్టుకుని ప్రభుత్వం ఇవ్వలేదు. ఆనాడు ఆఫీసుకు వచ్చినవారందరికి ఈ benefit అందగలదనే దృష్టితో ఇచ్చాము.

శ్రీ జె. బి. ముత్యాలరావు [[illegible]-రిజర్వుడు]:- అధ్యక్షా, తెలంగాణా ఉద్యోగులలో కొంతమందికి scales of pay, ఎక్కువ చేయడము జరిగింది అదే category వారికి ఆంధ్రులకు తక్కువ scales ఉన్నవి. జీతాలు తక్కువే. ఈ రెండు ప్రాంతాలవారికి సమాన స్థాయిలో scales of pay అన్ని categories లోను సమన్వయముచేసి యిచ్చే ప్రయత్నము ప్రభుత్వానికి ఉన్నదా?

*Mr. Speaker*:- This is a different question altogether. This does not arise now.

శ్రీ పి. సుందరయ్య [గన్నవరం].— అధ్యక్షా, హాజరు అయినవారికి increment అని చెప్పి, పోలీసులకు, Police Inspectors కు, Deputy Tahsildars కు, తరువాత secretariat లోని Superintendents కు, Assistant Secretaries కు జీతాలు పెంచడము జరిగింది. మిగిలిన వారికి ఏమీ లేదు. ఈ విధముగ యివ్వడమువల్ల, వీరందరిని ప్రభుత్వము తన చేతిలో పెట్టుకోవడము, మిగిలిన వారిని కించపరచడమనే దోరణితో ప్రభుత్వము ఈ విధముగ వ్యవహరించిందా? లేకపోతే ప్రత్యేకంగా ఈ categories లో ఉన్న వారికి యిదివరకే ఎక్కువగ జీతాలలో వృద్ధిచేశారు ఇప్పుడు ఈ ad hoc increment కూడ వారికే ముట్టింది. అయితే మిగిలినవారికికూడ ఎందువల్ల జీతాలు పెంచలేదు?

*Sri N. Sanjeeva Reddy* - Mr. Speaker Sir this has no relevance to the main question The question is about the Quit work day. The question is, "whether it is a fact that the N.G.Os. who did not participate in "Quit work day" have been granted one increment?

శ్రీ పి. సుందరయ్య:- ఒక ఇంక్రిమెంటు ఇచ్చారా అని ప్రశ్నించారు.

మిస్టర్ స్పీకర్ :— ప్రభుత్వంతో కో-ఆపరేట్ చేసి స్ట్రయికు లో చేరకుండా వున్న వారికి బహుమతి ఇచ్చారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- జవాబు చెప్పటానికి నాకు అభ్యంతరము లేదు. అయితే, ఏదో జ్ఞాపకమున్నదానినిబట్టి ఆన్సర్ చేయడంకన్న ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే స్కేల్స్ ఆఫ్ పే మొదలయిన వివరాలతో సహా సమాధానం ఇయ్యడానికి

నాకేమీ ఆక్షేపణ లేదు. వారు కమిటీమెంబరు కనుక అన్ని విషయాలు వారికి జ్ఞాపక ముండవచ్చు. నాకు అన్ని విషయాలు జ్ఞాపకముండవు. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే జవాబిస్తాను.

శ్రీ పి. సుందరయ్య:- క్విట్ వర్కు-డే నాడు ఆఫీసులకు హాజరైనవాళ్లకు ప్రభుత్వం పక్షపాత వైఖరితో ఒక ఇంక్రిమెంటు యిచ్చినది. అంతేకాక పే కమిటీ యొక్క సిఫార్సులకు భిన్నంగా పైతరగతి ఉద్యోగస్థులకు, అనగా తహసీల్ దార్లకు, పోలీసు ఇనస్పెక్టర్లకు, సెక్రటేరియట్ సూపరింటెండెంట్లకు, అసిస్టెంట్ సెక్రటరీలకు హెచ్చు జీతాలు ఇస్తున్నారు. ఈవిధంగా ఎందుకు చేయవలసి వచ్చింది?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- కొంచెం ఆలోచిస్తే శ్రీ సుందరయ్యగారు యీ ప్రశ్న వేసివుండరు. క్విట్ వర్కులో పాల్గొన్న సూపరింటెండెంట్లకు కూడా యీ స్కేల్ ఆఫ్ పే వస్తుంది. కాబట్టి దానికి దీనికి ముడిపెడితే ఎట్లా? క్విట్ వర్కు-డే నాడు తెలంగాణావారు ఆంధ్ర ప్రాంతంవారు కొందరు ఆఫీసుకు వచ్చారు. కొందరు రాలేదు. ఆఫీసుకు రానివాళ్లకు కూడా యీ కొత్త స్కేల్ ఆఫ్ పే వర్తిస్తుంది.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి - క్విట్ వర్కు-డే నాడు ఎన్. జి. ఓ. ల ప్రతినిధి మంత్రిగారితో మాట్లాడి ఒక అంగీకారానికివచ్చి స్ట్రయిక్ కాల్ ఆఫ్ చేశారు కదా? అలాంటి పరిస్థితులలో యీరకంగా కొందరికి బహుమాన మిస్తామనడం సబబా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- అది రాంగ్ ఇన్ఫర్మేషన్. ఎవరో వచ్చి ఏదో చెప్పి వుంటారు. ఎగ్రిమెంటేమీ లేదు, నాదగ్గరకు రాలేదు నన్ను చూడలేదు. ఇంకో మంత్రిని ఎవరినైనా చూచి వున్నా ఎటువంటి ఎగ్రిమెంటు లేదు. ఎటువంటి కండిషన్ లేదు. ఏదో మొదట కొంత అల్లరిచేసి తరువాత బుద్ధివచ్చి నప్పుడు లోపలికి పోయినారు.

మిస్టర్ స్పీకర్:- వాళ్లంతట వాళ్లే వెళ్లారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:- ఆర్థికమంత్రిగారితో ఎన్. జి. ఓ. ల ప్రతినిధులు మాట్లాడినది వాస్తవముకాదా? వాళ్లకే బుద్ధివచ్చి వెళ్లినారని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. Was there no agreement and conditions which were accepted. మంత్రిగారితో మాట్లాడిన తరువాత ఒక స్టేట్ మెంటు ఇచ్చినది వాస్తవము కాదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి - చీఫ్ సెక్రటరీతో మాట్లాడారు. కొందరు మినిష్టర్సుతో మాట్లాడారు. కొందరు లీడర్స్ ఆఫ్ అపోజిషన్‌తో మాట్లాడారు అంతమాత్రంచేత అందరితోనూ ఎగ్రిమెంటుకు వచ్చారని ఎట్లాచెప్పగలం? వారు మినిష్టరులతో మాట్లాడారు. పగలు కొంతమందితో మాట్లాడారు. రాత్రులు మరి కొందరితో మాట్లాడారు. అవన్నీ చెప్పడం మంచిదా?

**IRRIGATION OF THE GOVERNMENT ASSESSED WET LAND.**

265—

**497 Q.—Sri S. Vemayya (Put by Sri G. Yellamanda Reddy):*

Will the hon. Minister for Revenue be pleased to state:

whether there is any rule that the S.J. Dar who occupies the Government assessed wet land is entitled to take water from the Government source to irrigate his land?

*The Minster for Revenue (Sri K.V. Ranga Reddy)*: Any land registered as wet is normally entitled to irrigation from the source under which it is registered.

మాగాణీగా రిజిష్టరు చేయబడిన భూమి సాగుకై సాధారణంగా అది ఏ వనరు క్రింద రిజిష్టరు చేయబడెనో ఆవనరునుండి నీరు తీసుకొనవచ్చును.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:- ఆ రకంగా శివాయి జమాదారుల కందరకును నీళ్లు యివ్వటానికి ప్రభుత్వం ఉత్తరువులు పంపినదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:- శివాయి జమాదారులు ఆక్రమించుకొన్న భూములను మాగాణీగా రిజిష్టరుచేసి వున్నట్లయితే ఏ నీటి వనరు క్రింద రిజిష్టరు చేయబడినదో ఆ నీటి వనరు నుండి నీరు ఇవ్వవలెనని సెటిల్మెంటువారు నిర్ణయించారు. దానినుండి నీరు యిస్తున్నారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:— శివాయి జమా అనడంతోనే ఆయకట్టు క్రిందకు రావడానికి వీలుగా ఉన్న భూమిగానే నమోదయి వుంటుంది. అటువంటి సందర్భములలో ఆయకట్టును చేర్చుకోవటానికి ప్రభుత్వం అనుమతిస్తుందా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:—ఏ నీటి వనరునుంచి నీరు యివ్వవలెనని సెటిల్మెంటువారు నిర్ణయించారో ఆ వనరునుంచే నీరు యిస్తారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి— శివాయి జమాగా వుంటే పట్టాలు వుండవు. సాగు లెక్కలు వుండవు. Whether he is entitled to take water from the Government source to irrigate his land— అలాంటి సందర్భములో పట్టాలు లేకపోయినప్పటికి నీరు యివ్వడానికి ప్రభుత్వం యోచిస్తుందా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— రిజిష్టరయిన ఆయకట్టు కంటె ఎక్కువగా నీరువున్నదని స్పష్టమయినపుడు శివాయిజమా భూములకు నీరు యిచ్చే వీలున్నప్పుడు సామాన్యముగా వాటిని ఆయకట్టులోనికి తీసుకొనివచ్చి నీళ్లు యివ్వడానికి ప్రభుత్వం యోచిస్తుంది.

### MINOR IRRIGATION WORKS.

266—

*636 Q.— *Sri* S. *Verrayya (Put by Sri G.Yellamanda Reddy)*:

Will the hon. Minister for Revenue be pleased to state:

the amount of money spent on Minor Irrigation works in 1958-59 in the state?

*Sri K. V. Ranga Reddy:* It is presumed that the Member is referring to works in charge of the Revenue Department. An amount of Rs. 64,96,248/- has been spent on Minor Irrigation works during 1958–59. In addition, a sum of Rs. 3,55,345/- was spent on the restoration of tanks in the Andhra area from out of the Plan provision made for this purpose.

గౌరవ సభ్యుడు రెవెన్యూ శాఖాధికారి అధికారియందు క్రింద వున్న పథకములను గురించి ప్రశ్నిస్తున్నట్లు భావించబడినది. 1958—59 సంవత్సరములో చిన్న తరహా నీటి పారుదల పథకములపై రు. 64,96,248 మొత్తం ఖర్చుపెట్ట

బడినది. ఇందుకు అదనముగా చెరువుల పునరుద్ధరణ నిమిత్తం చేయబడిన ప్రణాళిక మొత్తం కేటాయింపునుంచి ఆంధ్ర ప్రాంతములో చెరువుల పునరుద్ధరణకుగాను రు. 3,55,345 మొత్తం ఖర్చు చేయబడినది.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి — ఎంత మొత్తం కేటాయించారు. కేటాయించిన మొత్తం అంతా ఖర్చయినదా లేక కొంత మిగిలిపోయినదా?

**శ్రీ కే. వి. రంగారెడ్డి:**— కొంత మిగిలింది.

శ్రీ జి ఎల్లమందారెడ్డి - ఎంత మిగిలింది; ఈ మిగులుకు కారణము లేమి?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— రు. 71,55,091 కేటాయింప బడినది. రు. 64,96,248 ఖర్చయినది. రు. 6,58,843 మిగిలింది.

శ్రీ జి. ఎ మందారెడ్డి — ఆరు లక్షలు అంత చిన్న మొత్తం కాదు. ఎందుకు మిగిలిపోయిందో మంత్రిగారు తెలవిస్తారా? ఈ మొత్తం వచ్చే సంవత్సరంలో ఖర్చుచేయటానికి అవకాశం వుంటుందా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. సి. శేషాద్రి — చిన్న చిన్న నీటి వనరుల అభివృద్ధికిగాను ఉద్దేశింపబడిన మొత్తములను గ్రామస్థులనుండి మేచింగ్ కంట్రిబ్యూషన్ గా తీసుకోవడం జరుగుచున్నదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— సామాన్యంగా లేదు.

శ్రీ డి. కొండయ్య చౌదరి:— దాదాపు ఏడు లక్షల రూపాయలు మిగిలిపోయినవని చెబుతున్నారు. ఎస్టిమేట్సు తయారుకాక యీ మొత్తం ఖర్చుకాలేదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— పనిచేసేవాళ్లు తగినంతమంది దొరక్క కొంత మొత్తం ఖర్చుకాలేదు. ఇంతవరకు తెలంగాణా ప్రాంతంలో 10 ఎకరాలు ఉన్నవే మైనరు ఇరిగేషన్ క్రింద వుండేవి. అయితే ఆంధ్ర ప్రాంతంలో వలెనే 100 ఎకరాలు వున్నవి కూడా మైనరు ఇరిగేషన్ క్రిందకు తేబడినవి. రెవెన్యూ డిపార్టుమెంటులో ఇంజనీర్లు, సూపర్ వైజర్లు చాలినంతమంది లభించనందువల్ల అంత మొత్తం ఖర్చుకాలేదు.

శ్రీ ఎన్. సి. శేషాద్రి (రాయదుర్గ్):— మేచింగ్ కంట్రిబ్యూషన్ పుచ్చుకోవడం లేదని మంత్రిగారు చెబుతున్నారు. కాని మైనరు ఇరిగేషన్ సోర్సెస్‌ను రిపేరు చేయడానికి మేచింగ్ కంట్రిబ్యూషన్ అడగడం జరుగుతున్నది. ఆ విధముగా మేచింగ్ కంట్రిబ్యూషన్ లేకుండా యీ రిపేర్స్ చేయవలసినదని ప్రభుత్వంవారు ఉత్తరువులు పంపిస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— సాధారణంగా అడగరని అన్నాను కాని అన్ని సందర్భాలలోను అడగరని నేను చెప్పలేదు. కొన్ని సందర్భాలలో అడుగుతారు.

శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబునగరు):— ఏ జిల్లాలో ఈ డబ్బు మిగిలిపోయింది. వచ్చే సంవత్సరం ఆ జిల్లాలోనే ఖర్చుచేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— ఏ ఏ జిల్లాలలో ఖర్చుపెట్టలేదో వివరాలు నా దగ్గర లేవు. యే పని పూర్తికాకుండా ఉండిపోయినదో సాధారణంగా ఆ పనినే పూర్తిచేసే ప్రయత్నం చేస్తారు.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు):— ఈ డబ్బు ఖర్చు అయినందువల్ల కొత్తగా పెరిగిన ఆయకట్టు ఎంతో మంత్రిగారు తెలవిస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:— ఇంత నిరుద్యోగ సమస్య ఉన్నదంటున్నారు. అయినా, మళ్లీ మనుష్యులు దొరకడం లేదు పని చేయడానికి అని అంటున్నారు. కాబట్టి అక్కడ గ్రామాలలో వాళ్లకు ఆపని ఇచ్చినట్లయితే, పనులు జరుగుతాయి. నిరుద్యోగ సమస్యకూడ తీరగలదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి:— ఇంజనీర్లు, డాక్టర్లు ఎక్కడా నిరుద్యోగులుగా లేరు. వారు కావలసినంతమంది లేనందువల్లనే దవాఖానాలు ఎక్కువగా పెట్టలేకుండా ఉన్నాము. తరువాత ఇటువంటి మరమ్మతు పనులుకూడా పూర్తికాకుండా ఉన్నాయి.

శ్రీ డి. కొండయ్యచౌదరి:— Matching grants విషయంలో ఎక్కడైనా minor irrigation work కొరకు, local people కొంత contribution ఇస్తామని వాగ్దానాలు చేసినటువంటి సందర్భాలలో కూడా నిరాకరింపబడినటు

వంటి సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా local people వాగ్దానాలుచేసి డబ్బు వసూలుచేసి deposit చేస్తే, అటువంటి చోట్ల minor irrigation work కు ఏదైనా preference ఇవ్వడానికి ప్రభుత్వంవారు ప్రయత్నంచేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి:— తప్పకుండా చేస్తామండి. అక్కడ పనిచేసేవాళ్లు దొరకక చేయలేదుగాని, ప్రభుత్వము ఆ పనులు చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నది. అటువంటి స్థలాల్లోకూడ పనులు చేయించాలనే ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది.

شری ماد هوراؤ (چوگل) - جناب صدر - حال هی میں تلنگانه میں مائنر اریگیشن کے سلسلے میں سو یکر کی حد تک ریوینیو بورڈ کو اختیار دیا گیا هے - لیکن انجینیرنگ اسٹاف بہت کم هے اس وجہه سے کام ٹھیک نہیں هورها هے - اسلئے کیا ریوینیو کے تحت انجینیرنگ اسٹاف دینے کی کوشش فرمائینگے -

شری کے - وی - رنگا ریڈی - بہت کوشش کیجارهی هے - پہلے تو کچھه بھی نہیں تھا اب تو لوگ مل گئے هیں اور ابھی لوگوں کی ضرورت هے -

### WATER SUPPLY SCHEME IN NARAYANPET.

267—

*366 Q.— *Sri Banappa Gandhi (Makhtal-General)*

Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the investigation has been completed regarding the (Water) Supply Scheme in Narayanapet, Makthal Taluk, Mahbubnagar District;

(b) if so, the estimated expenditure thereon;

(c) whether any memorandum has been received by the Government from the Municipality of Narayanpet requesting for the grant of amount in the shape of loan; and

(d) if so, the decision taken by the Government?

*The Minister for Local Administration and Labour,* *(Sri D. Sanjeevayya)*:

(a) Yes; except for taking borings in the Jaiapur Nala which is fixed as the source.

(b) The approximate cost of installation and annual maintenance charges of the scheme area Rs. 12.44 lakhs and Rs. 43,400/- respectively.

(c) No, Sir.

(d) Does not arise.

శ్రీ బసప్ప గాంధి.— ఈ విషయం గురించి ప్రభుత్వమువారిని ఎన్నోసార్లు కోరారు. కాని ఇంతవరకు పని ప్రారంభించటానికి ప్రభుత్వము ఆలోచిస్తూనే ఉన్నది

శ్రీ డి. సంజీవయ్య - ఇది బహుశా మూడవ పంచవర్షప్రణాళికలో వస్తుందేమోనండి.

## *PROHIBITION OF CONSUMPTION OF OPIUM.*

268—

**569 Q.—Srimati T. Lakshmikanthamma:*

Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) the steps taken by the Government to prohibit the consumption of opium in accordance with the recommendations of the All India Narcotics Conference; and

(b) the number of permits issued in the Andhra region by the Excise Department during 1959?

*Sri D Sanjeevayya* (a) In accordance with the recommendations of the All India Narcotics Conference, orders have been issued to prohibit the use of Opium for non-medical purposes through Excise Vendors shops in the Telangana area from 1-4-1959. But opium is being supplied to the Registered Addicts on medical certificates, from Government Opium Depots at one tola a time subject to a maximum quantity of 4 tolas in a month.

(b) The number of permits issued in the Andhra area by the Exise Department during 1959 is 5546.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ:- ఈ permits ఏ పద్ధతిపైన ఇస్తున్నారు.

శ్రీ డి. సంజీవయ్య:- ఇందులో ఉన్నది గదండి! Addictsగా ఉండే వాళ్లకు medical certificates పైన ఇస్తారు.

శ్రీ బి. అప్పారావు:- Medical certificates పైన permits ఇస్తున్నారని అన్నారు. కాని ఈ medical certificates కొరకు local doctors ను అడిగితే, D.M.O. గారి దగ్గరకు పోవాలంటారు. D.M.O. గారి దగ్గరకు పోతే, local doctors దగ్గరకు పొమ్మంటున్నారు. కనుక ఈ certificates సంపాదించడం కష్టంగా ఉంది.

శ్రీ డి. సంజీవయ్య:- Medical certificates అంటె, ఏ డాక్టరు అయినా ఇవ్వవచ్చుకదా అనే presumption మీద మాట్లాడుతారా?

శ్రీ బి. అప్పారావు:- అసలు గవర్నమెంటు డాక్టర్లందరూ medical certificates ఇవ్వవచ్చునా, లేదా?

శ్రీ డి. సంజీవయ్య:- ఇవ్వవచ్చునండి.

శ్రీ జి. నాగేశ్వరరావు:- లేదండి. D.M.O. సంతకం చేసిన సర్టిఫికెట్లు ఉంటేనే ఈ permits ఇస్తున్నారు. దానికొరకు సామాన్య ప్రజలు జిల్లా headquartersకు పోయి, చాలా ఇబ్బంది పడవలసి యుంటుంది. కనుక అయా తాలూకాలలో ఉండే గవర్నమెంటు డాక్టర్లు certificates ఇస్తే చాలును అనే విధంగా ఏర్పాటు చేస్తారా?

శ్రీ డి. సంజీవయ్య:- అది ఆలోచన చేస్తామండి. చాలామంది—5,546 మంది, addicts ఉంటున్నారు. కాబట్టి అంతమందికి అనుకూలంగా ఉండేందుకు చిన్న డాక్టర్లుకూడా ఇచ్చేటట్లు ఏర్పాటు చేస్తాము.

శ్రీ డి. కె. సత్యారెడ్డి [గద్వాల]:- సాధారణంగా ఆయుర్వేద డాక్టర్లకు నల్లమందుతో చాలా అవసరం ఉంటుంది. మందులు తయారుచేయడానికి. ఆవిధంగా కావాలని అంటే certificates తీసుకొస్తే ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- దేనికి? ఆయుర్వేద డాక్టర్లు మందులో నల్లమందు కల్పడానికా లేక తినడానికా?

శ్రీ డి. సంజీవయ్య:- మందులో కలుపుతున్నారు. అదికూడా gradual గా discourage చేయాలని ఆలోచిస్తున్నాము. అంతేకాకుండా, All India level లో ఈ మందులు తయారుచేసే సందర్భంలో research చేసి, ఇది వాడకుండా మందులు తయారుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ వా(డేవు గోపాలకృష్ణ (పిఠాపురం):—ఇక్కడ ఈ నల్లమందు మందు కోసం తీసుకోడానికి licence పెట్టారు. కాని చైనాలో మాదిరి ఇక్కడ కూడ విరివిగా కాల్చుకోడానికి అది supply చేసేందుకు ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:- British Government పోవడంతోటే, అది నిషేధించారు.

శ్రీ వా(డేవు గోపాలకృష్ణ:- ఆ నిషేధాన్ని తీసివేయడానికి ఆలోచిస్తారా అని.

మిస్టర్ స్పీకర్:— ఆ నిషేధము అట్లాగే వున్నది కదా!

శ్రీ ఎ. వెంకటరామారెడ్డి [దర్శి]:- మందుల్లో opium కలపకుండా ఉండే మార్గాన్ని ఏదైనా ఆలోచిస్తున్నారని అన్నారు. అది కలపకుండా ఉండేందుకు ఆలోచిస్తున్నారా లేక కలపవలసినక్కరలేకుండానే వాళ్ళకు relief ఇచ్చే మార్గాన్ని ఆలోచిస్తున్నారా?

శ్రీ డి. సంజీవయ్య:- ఇది కలపకుండానే మందులు effective గా ఉండేటట్లు ప్రయత్నం చేస్తున్నాము.

INDIAN SOLDIERS', SAILORS' AND AIRMENS' BOARD.

269—

*575 Q.—*Srimati T. Lakshmikanthamma*

Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether Indian Soldiers', Sailors' and Airmens' Board proposed to formulate schemes for the permanent rehabilitation of widows of ex-servicemen?

(b) whether there is any proposal to open After-Care Homes for the above purposes; and

(c) the number of applications for help received by the Board from the widows?

*Sri D. Sanjeevayya:* (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Twenty seven.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ:- ఈలాంటి homes ఎన్ని ఉన్నాయో చెప్పగలరా?

శ్రీ డి. సంజీవయ్య:- ఇంకా ఆ homes పెట్టలేదు. పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు applications call for చేశారు. Govenment of India levelలో Indian Soldiers, Sailors and Airmens' Board అని ఒకటి న్యూఢిల్లీలో ఉన్నది. వారిదగ్గర ఇది ఇంకా proposal stageలోనే ఉన్నది.

PAID HOLIDAYS TO THE WORKERS OF INDUSTRIAL CONCERNS IN THE PRIVATE SECTOR.

270—

*576 Q.—*Smt. T. Lakshmikanthamma:*

Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the Government have any information about the number of industrial concerns in the private sector which are granting paid holidays to their workers for national holidays like the Republic Day and Independence Day; and

(b) if not, whether the Government will take steps to collect the information?

*Sri D Sanjeevayya*: (a) Yes. Sir.

(b) No, Sir.

### *AMENITIES TO THE WORKERS OF GOVERNMENT PRESS, HYDERABAD.*

271—

* *689 Q. Sri S. Vemayya (Put by Sri V. Visweswara Rao).* Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the Government received a letter dated 25-2-1959 from Sri S. Vemayya, M.L.A. regarding amenities to the workers of the Government Press, Hyderabad; and

(b) if so. the action taken thereon?

*Sri D Sanjeevayya*.. (a) Yes, Sir.

(b) After acknowledging receipt of the letter, the Commissioner of Labour and the Chief Inspector of Factories were instructed to look into the matter.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- ఆ letter లో ఏమేమి allegations ఉన్నాయని, ఏ ఏ కారణాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు?

శ్రీ డి. సంజీవయ్య:- అక్కడ canteen లేదని, latrine, urinal facilities లేవని, accomodation లేదని, school of printing and technology కావాలని, అంతే కాకుండా casual leave, increament, bonus, overtime allowance, leave salaries, regulations of services—వీటన్నింటిని గురించి వ్రాశారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- వారు ఫిబ్రవరిలో వ్రాస్తే, గత ఆరు నెలల నుంచి, వీటిలో ఏమైనా ఏర్పాటు చేయడానికి చర్యతీసుకొన్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ డి. సంజీవయ్య:- చెప్పాను గదండి. Labour Commissioner కు కొన్ని issues పంపించాము. School of printing and technology పెట్టే విషయం గురించి Director of Printing కు వ్రాశాము. canteen విషయం Chief Inspector of Factories చూడాలి కాబట్టి అది ఆయనకు వ్రాశాము. ఇంకా వారినుంచి సమాధానాలు రాలేదు. Action తీసుకొంటూ ఉంటారని అనుకొంటున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- ఇది గవర్నమెంటు ప్రెస్సే కాబట్టి departmentsకు వ్రాసేదానికంటె, ప్రభుత్వమే అవసరమైన amenities కలుగజేయటానికి ఏమైనా చర్య తీసుకొంటూరా?

శ్రీ డి. సంజీవయ్య:- గవర్నమెంటుఅంటె, అందులో departments ఉన్నాయి గదండి. Labour department కు సంబంధించిన విషయాలు, ఆ departmentతో consult చేయవలసి యుంటుంది వారు managementతో consult చేయాలి. వాళ్లు మళ్లా industries departmentను ఇతర departments ను consult చేయాలి. వాళ్లందరితోను సంప్రతింపులు జరిపి వాళ్లకు ఉండే కష్టాలు ఏమిటో తెలుసుకొని గదా చేయవలసియుంటుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- గత ఆరునెలల నుంచి, అందులో ఒక్క amenity అయినా కలుగజేయడానికి ఏమైనా చర్య తీసుకొన్నారా?

శ్రీ డి. సంజీవయ్య:- చెప్పాను గదండి. వారినుండి ఇంకా జవాబు రాలేదు, action తీసుకొంటూ ఉంటారని. ఇప్పుడు canteen లేదని Chief Inspector of Factories కు వ్రాశాము. ఆయన పోయి Director of Printing తో మాట్లాడి ఉంటారు. ఒకవేళ ఇప్పటికి canteen పెట్టే ఉంటారేమో. ఇంకా ఆయన నుంచి రిపోర్టు రాలేదు.

శ్రీ జి. యల్లమంద రెడ్డి:- ఇది ప్రభుత్వపు యాజమాన్యం క్రింద ఉండేది కదా. ఆటువంటప్పుడు ఇది ఆదర్శప్రాయంగా వుండేందుకు కనీసం canteen

latrine మొదలైనా minimum amenities కూడా లేకుండా ఉండటం సరియైనటువంటిది కాదు. అందువల్ల వీటిని త్వరలో పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ డి. సంజీవయ్య:- చేస్తుంది.

### MATCHWOOD AND SOFT PLANTATIONS IN TELANGANA REGION

272—

*565 Q.—*Smt. T. Lakshmikanthamma:*

Will the hon. Minister for Agriculture be pleased to state;

(a) the progress made under the scheme relating to matchwood and soft plantations in the Telangana region during 1958-59; and

(b) whether the scheme will be continued during 1959-60; and if so, the details thereof?

*The Minister for Agriculture (Sri P. Thimma Reddy):*

(a) The following work was done during 1958-59;

1) In Warangal Division:- Fresh Plantations over 50 acres and maintenance of old plantations raised on 100 acres.

2) In Medak Division:- Preliminary work on 100 acres is being done.

The total expenditure on the scheme during 1958-59 was Rs. 10,000/-.

(b) The scheme is being continued in 1959-60 and it is proposed to take up fresh plantations over 150 acres in Warangal and Medak Divisions besides the maintenance of the old plantations. An amount of Rs. 13,000 has been provided for this purpose.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :- అధ్యక్షా, మన రాష్ట్రంలో కావలసినంత matchwood దొరుకుతోందా? లేక ఇది ఏ ఏ జిల్లాలలో expand చేయడానికి అవకాశం ఉన్నది?

శ్రీ పి. తిమ్మారెడ్డి:- Matchwood ఏ ఏ జిల్లాలలో ఎంతెంత ఉన్నది పూర్తి సర్వే లేదు. అది అవసరమైన ప్రాంతాలలో కావలసినంత లేదు వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఉంటే ఎక్కువ ఉపయోగంగా ఉంటుంది. ఆ ప్రాంతాలలో regenerate చేయుటకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీ ఇ. చిన్నప్ప:- ఆ చెట్టు పేరు ఏమిటో తెలుపుతారా? మహబూబ్‌నగర్ జిల్లాలో అమరవాడ ప్రాంతంలో ఈ చెట్లు ఉన్నవని మంత్రిగారికి తెలుసా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఉండవచ్చును. బూరుగుల అంటారు. ఎక్కడెక్కడ వున్నదో సర్వేచేయాలని చెప్పాను. అన్ని జిల్లాలలోను వివరాలు సేకరించమని ఉత్తర్వులు యివ్వబడినవి.

## *NOMADIC TRIBES.*

273—

*525 Q.— *Sri B. Sriram Murthy* [*Put by Sri G. Suryanarayana (Gajapathinagaram-General)*]

**Will the hon. Minister for Education be pleased to state:**

**(a) whether the Government propose to examine the conditions of the nomadic tribes with a view to improve their conditions; and**

**(b) if so, the steps being taken in this regard?**

*The Minister for Education* (Sri S. *B. P. Pattabhi Rama Rao*):

**(a) Steps are already being taken to ameliorate the conditions of nomadic tribes who are mostly Vimukhajathis.**

**(b) Colonisation aid to schools and Hostels and sinking of wells and other economic uplift schemes are being undertaken.**

**శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:-** [ఎ] దేశదిమ్మరుల స్థితిగతులు బాగుపరచడానికి ఇదివరకే చర్యలు తీసుకొనబడుచున్నవి. వీటిలో చాలతెగలు విముక్త జాతులకు చెందినవి.

[బి] పాఠశాలలు, వసతిగృహములు స్థాపించు నిమిత్తం సహాయం చేయుట, బావుల త్రవ్వకం తదితర ఆర్థికాభివృద్ధి పథకాలు చేపట్టబడుచున్నవి.

**శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:-** దేశదిమ్మరిజాతులు అంటే ఎవరు?

**మిస్టర్ స్పీకర్ -** దిమ్మరులుగా తిరుగుతున్న వారు చాలమంది ఉన్నారు.

**శ్రీ బి. అప్పారావు:-** వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటో తెలియజేస్తారా?

**శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు:-** వారికి చదువు చెప్పిస్తున్నారు, ఇండ్లు కట్టిస్తున్నారు. చిన్నచిన్న పరిశ్రమలు నడుపుతున్నారు. వారి ఆరోగ్య రక్షణకు కావలసిన మందులు సహాయం చేస్తున్నారు. వ్యవసాయం చేసుకొనుటకు సౌకర్యములు కలుగజేస్తున్నారు. ఇటువంటివి చాల ఉన్నవి.

**శ్రీ బి అప్పారావు.-** వారు వీధులవెంట తిరుగుతూ అల్లిక పనులు చేసుకొని పిల్లలకు బట్టలు అమ్ముకొని జీవిస్తున్నారు. అటువంటివారిని గురించి నేటి వరకు సర్వే లేదు. లోకల్‌గా ఉన్న జిల్లా ఆఫీసరుగారికి తెలిపితే, అది ఎట్లా సాధ్యంఅవుతుంది అంటున్నారు. ఆ విషయం ప్రభుత్వం గుర్తించిందా? సర్వే చేసి ఆ విధంగా రోడ్లప్రక్క జీవించేటటువంటివారు ఎంతమంది ఉన్నారో వారి సంఖ్య తేలుస్తారా?

**శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:-** ఎట్లా సాధ్యం అవుతుంది? ఇవాళ ఒకచోట ఉంటారు. రేపు ఇంకొకచోటకు పోతారు. దేశదిమ్మరులని వారి పేరులోనే ఉన్నది. వారి సంఖ్య ఒక రోజులో తేల్చే విషయంకాదు, గౌరవ సభ్యులు చెప్పే విషయం ఈనాటి వరకు నాదృష్టికి తేలేదు.

**శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:-** వారికి వేరే శాశ్వతంగా పనులు దొరకక దేశదిమ్మరులుగా ఉన్నారా? అయితే ప్రభుత్వ భూములమీద, వారిశక్తిని వినియోగించి కోఆపరేటివ్ ఫార్మింగ్ చేయించేందుకు ఆలోచిస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు - దేశదిమ్మరితనానికి కారణం అడిగితే ఎలా చెప్పను? అది సాధ్యమయిన విషయం కాదు. వారి కులము అది, వారివృత్తి అది, ఆవిధంగా తిరగడం నానాటికి పెరిగిపోతోందని చెబుతున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- కొందరు అలవాటుచొప్పునకూడ తిరుగుతుంటారు, అది కులానికి సంబంధించేకాదు. కొందరికి కాళ్లు దురద పెడుతూంటే ఊరికే తిరుగుతుంటారు. అది వారి నేచరు.

శ్రీ మౌలానా సాహెబ్:- ఎక్కడివారికి అక్కడ స్థావరాలు ఏర్పరచి ఒక చోట వుండేట్లు చేస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- ఎంతో ప్రయత్నం చేస్తున్నారు వారు ఉండరు, కాలు నిలవడంలేదు. దానికి కొంత టైము పడుతుంది. వారిని స్థావరంగా ఉంచడానికి యెన్నో attractions చూపుతున్నారు attract కావడం లేదు.

శ్రీ పి. కోదండరామయ్య (పోలవరం):- అధ్యక్షా, దేశదిమ్మరుల విషయంలో సెంట్రల్ గవర్నమెంటు ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ యీ హైదరాబాదుకు కూడా వచ్చింది. ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వమునకు వచ్చినదా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- నా దృష్టికి ఇంకా రాలేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:- దేశదిమ్మరుల తెగలు విభజించి ప్రచురిస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- అది కష్టమైన విషయము. వెంటనే సాధ్యం కాదు.

శ్రీ బసవమానయ్య:- దేశదిమ్మరులైన బిచ్చగాండ్రను వెనుకబడ్డ జాతులలో చేర్చుకొనవలెనని అప్లికేషను ఇవ్వబడినది. కేంద్రప్రభుత్వానికి వ్రాశారు. రెండు సంవత్సరము అయినది. కనీసం ఇప్పటికైనా ఆలోచించి వారిని వెనుకబడ్డ జాతులలో చేర్చుటకు ప్రభుత్వం గుర్తిస్తుందా?

మిస్టర్ స్పీకర్:- దరఖాస్తు పెట్టుకున్నారా?

శ్రీ బసవమానయ్య:- నేను మంత్రిగారికి వ్రాశాను, acknowledgment కూడ వచ్చినది.

శ్రీ యస్.బి.పి. పట్టాభిరామారావు:- ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు. ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ బసవమానయ్య:- అది ఈ సోషల్ డిపార్టుమెంటు మంత్రిగారికి సంబంధించిన విషయమే. వారిని వెనుకపడ్డ జాతుల క్రింద గుర్తించాలని, ఆ జాతులకు కలుగజేసే చదువు మొదలైన సౌకర్యములు కలుగజేస్తే స్థిరనివాసము ఏర్పరచుకొని బ్రతుకుతామని వారు కోరినారు. రెండు సంవత్సరముల నుంచి జవాబు లేదు.

మిస్టర్ స్పీకర్ :- వారిని backward communities లో చేర్చడం వల్ల చదువుకొనుటకు, ఉద్యోగాలకు హక్కులు వస్తాయని అడుగుతున్నారు. అది మంత్రిగారి నోటీసుకు వచ్చిందా, action తీసుకొంటున్నారా అని అడుగుతున్నారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- ఒక శాఖ ప్రత్యేకంగా ఆ పనే చేస్తున్నది. అది ఒక్కరోజులో అయ్యే విషయం కాదు.

శ్రీ బి. ధర్మభిక్షం (నక్రకల్):- దేశదిమ్మరుల కొరకై హైదరాబాదు నగరంలో వసతిగృహము ఏమి ఏర్పాట్లు చేశారు?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- హైదరాబాదులో వసతి గృహము ఏర్పాటుచేసినట్లు నా దృష్టిలో లేదు. వారు ఎక్కడైనా స్థావరంగా ఉండి వ్యవసాయం చేసుకోవడానికు వీలైన పరిస్థితులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ఏర్పాట్లు జరుగుతున్నవి, ప్రొవిజన్ కూడా వున్నది.

శ్రీ బి. ధర్మభిక్షం:- హైదరాబాదులో "సిటిజన్ హోమ్" అని ఉన్నది. దానిలో దేశదిమ్మరులకు ఏమయినా స్థానమువున్నదా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- నాకు తెలియదు. వేరే ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాచారం తెప్పించి చెబుతాను.

శ్రీ జి నాగేశ్వరరావు: వారు కొన్నాళ్ల దురదేవల్ల తిరుగుతున్నా రంటున్నారు. కాని వారు ఆర్థికంగా చాల వెనుకపడి యున్నారు. వారిని గురించి ఏ జిల్లాలోనైనా సర్వే చేయుటకు గత సంవత్సరంలో ఏమైనా ప్రయత్నం చేశారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- ప్రయత్నాలు చేస్తున్నాము. Successful కాలేదు. వారు ఒకచోట నిలకడగా వుండరు. కట్టినఇల్లు ఖాళీ చేసి మర్నాడు మరొక చోటికి పోతుంటారు. వారికి అదొక విధంగా గిట్టుబాటుగా యున్నది. ఎక్కడ ఎక్కువ సంపాదించుకో గలిగితే అక్కడికి పోతుంటారు. ఒకేచోట ఎక్కువ కాలము ఉంటే వృత్తి సాగకపోవచ్చును. అడుక్కు తినడమో, దొంగతనం చేయడమో అనేక రకాలుగ ఉన్నది కంట్రోలు చేయడానికి ప్రయత్నంచేస్తున్నాము. ఇటువంటి social reform ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదు.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డి:- ఈ దేశదిమ్మరితనాన్ని ఎందుకు నిషేధించకూడదు?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- కాన్‌స్టిట్యూషన్ ప్రకారం వారికి స్వాతంత్ర్యం వున్నది

§ Q. No. 274 (*624)

**BIFURCATION OF THE DISTRICTS FOR THE EDUCATIONAL PURPOSES.**

275—

*627 Q.—*Sri S. Vemayya (Put by Sri V. Visweswar Rao)*:

**Will the hon. Minister for Education be pleased to state;**

**whether there are proposals before the Government to bifurcate the districts for the educational purposes?**

Sri S. *B. P. Pattabhi Rama Rao*: The answer is in the negative.

---

§ Not put and answered.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- జిల్లాలలో హైస్కూల్సు సంఖ్య పెరిగినది. ఎలిమెంటరీ స్కూల్సు జిల్లాబోర్డ్సుకు స్వాధీనం చేయడమైనది. వాటిని inspection చేయవలసిన అవసరం ఉన్నది హైస్కూల్సుకూడ ఎక్కువ పెరగడం వల్ల యిట్లాంటి step తీసుకొంటారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- ప్రత్యేకం ప్రపోజల్సు పెండింగ్‌గా లేవు. ఎక్కడ అవసరమో అక్కడ bifurcate చేశాము. కొన్ని జిల్లాలలో trifurcate కూడ చేశాము. 40 హైస్కూల్సు పైనవుంటే supervision effectiveగా ఉండదని D.E.O ను ఏర్పాటు చేశాము. ఆ విధంగా ఆంధ్రలో 19 places, తెలంగాణాలో 10 places ఉన్నవి. ఏజన్సీ ఏరియాస్ కాక 29 places ఉన్నవి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- కృష్ణా జిల్లాలో 100 హైస్కూల్సుకు పైనఉన్నా ఇద్దరు మాత్రమే D.E.Os. ఉంటున్నారు. 40 హైస్కూల్సుకు ఒకరంటే, ఆ జిల్లాలో ముగ్గురు ఉండాల్సిన అవసరం ఉన్నది. దానిని మూడుగా చేస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- అవసరం లేదు. 40 పైన అయితే ఒక D E.O. అని చెప్పాను 100 స్కూల్సుఉంటే ఇద్దరు సహాయంగా కావాలి. ముగ్గురు అవసరం లేదు.

శ్రీ జి. కొండయ్యచౌదరి:- అధ్యక్షా, నెల్లూరులోకూడ ఇట్లాగే బైఫర్‌కేట్ చేసినారు డి. ఇ ఒ. ఆఫీసు ఉండటానికి ఇల్లులేక, సెకండరీగ్రేడు ట్రయినింగు స్కూల్లో ప్రస్తుతం ఉండటం జరిగింది. చాలా ఇబ్బంది పడుతున్నామని డి. ఇ ఒ. స్టాఫ్ చెప్పారు. కాబట్టి ఆ ఆఫీసుకు త్వరగా వసతి ఏర్పాటుచేయడానికి గాని, దానిని యింకో చోటికి షిఫ్ట్ చేయడానికిగాని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- ఈ విషయం పరిశీలనలో ఉన్నది. నాదృష్టికి ఇదివరకే ఈవిషయం చెంచురామానాయుడుగారు తెచ్చారు. అది పరిశీలిస్తున్నాము.

శ్రీ షేక్ మౌలాసాహెబు :- కనిగిరి అక్కడి తాలూకాకు సెంటర్‌లో ఉన్నది. కనుక అక్కడ వున్న డి. ఇ. ఒ. ఆఫీసును ఇతర ప్రాంతాలకు మార్చకుండా చూస్తారా? ఆ ఆఫీసుకోసం అక్కడ ఒక పక్కా బిల్డింగు కట్టించడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు — బిల్డింగ్స్ కట్టటం అంటే దానికి చాలా కాలం పడుతుంది. అంతవరకు డి. ఇ. ఒ. ఆఫీసు ఉండకుండా ఉండటం సాధ్యం కాదు. అక్కడ బిల్డింగ్సు లేకపోతే, ఆ ఆఫీసును మరొకచోటికి తీసుకువెళ్లాలి. అక్కడ ఏమైనా బిల్డింగ్స్ ఉంటే, ఆ ఆఫీసు అక్కడే ఉండవచ్చును.

శ్రీ షేక్ మౌలా సాహెబ్ — నెల్లూరు జిల్లా తాలూకాలన్నింటికీ కనిగిరి సెంటర్‌లో ఉన్నది. కాబట్టి ఆ ఆఫీసును అక్కడే ఉంచేటట్లు చేయండి. అందుకుగాను, సురభి సుబ్బరామయ్య అనే డాక్టర్ ఇల్లు ఆ ఆఫీసుకు పనికి వస్తుందని నేను చూపించాను. కాని వారికి రైల్వే కూడలి ఉన్నచోట్ల, డివిజనల్ హెడ్ క్వార్టర్సు ఉన్నచోట ఆఫీసు ఉండాలనే ఆలోచన ఉన్నది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు - అది సెంట్రల్ ప్లేస్ అనే ఉద్దేశంతోనే, అక్కడ తగినంత స్థలం ఉంటే, ఆ ఆఫీసు అక్కడ ఉంచాలని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. కాని, అక్కడ బిల్డింగ్స్ లేకపోతే, ఆ ఆఫీసును మరొక చోటికి తీసుకువెళ్లక తప్పదు కదండీ.

శ్రీ జి. యలమందా రెడ్డి:- మంత్రిగారు చెప్పిన స్టేట్‌మెంట్ ఏమాత్రం సరైనది కాదు. అది మా ప్లేస్. అక్కడ బిల్డింగ్స్ ఉన్నవి. కాని, మంత్రిగారు చెప్పిన సమాధానం చాలా సందేహాస్పదంగా ఉంది. "చెంచు రామానాయుడుగారు చెప్పారు పరిశీలనలో వుంది" అన్నారు. కనిగిరి ఎలక్ట్రిసిటీ ఉన్న ప్రాంతము. అది అన్ని తాలూకాలకు సెంటర్‌లో ఉన్న ప్రాంతము. కాబట్టి ఆ ఆఫీసును వేరే ప్రాంతానికి మార్చే ఆలోచనను మంత్రిగారు విరమించుకొంటారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- అలాంటి వాగ్దానము చేయలేను. ఆఫీసుకోసమే కాదు, అక్కడ ఉన్న ఉద్యోగులకుకూడా బిల్డింగ్స్ దొరకటం లేదని నాకు రిపోర్టు వచ్చింది. ఆ విధంగా నాకు డి. ఇ. ఒ. వ్రాశారు, రీజియనల్ డైరక్టర్ వ్రాశారు. అయినప్పటికీ తొందరగా డెసిషన్ తీసుకోకుండా, అక్కడే ఉంచటానికి ఏమయినా వీలవుతుందేమోనని పరిశీలన చేస్తున్నాము. గౌరవసభ్యులు అక్కడ బిల్డింగ్స్ చూపించి, సహాయం చేయకపోగా, "ఆ ఆఫీసు అక్కడ ఉంచాలి" అంటే— ఎక్కడ ఉంచగలము? దాన్ని వీధిలో ఉంచగలమా?

శ్రీ పి. సుందరయ్య — ప్రభుత్వం కనిగిరిలో ఉన్న ఆఫీసును చెంచు రామానాయుడుగారి సలహా ప్రకారం అక్కడినుండి మార్చి కందుకూరుకు గాని, ఇంకో చోటికిగాని తీసుకుపోవాలనే ఆలోచన ఉందా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు:- తెంచు రామానాయుడుగారిని నేను అడిగాను— "ఈవిధంగా ఇబ్బందిగా ఉంది ఏమిటి?" అని. ఆయన నెల్లూరు జిల్లావాడు గనుక, ఆయనను అడిగాను ఆ ఫైలు వచ్చినపుడు ఆయన వచ్చాడు. ఆయనను అడిగితే, "అక్కడ ఇబ్బందిగా ఉంటే, మరొక చోటికి ఎక్కడయినా మార్చటానికి వీలు దొరుకుతుంది"అని ఆయన సలహాచెప్పాడు. దానిమీద మేము అడిగాము— ఎక్కడెక్కడ వీలవుతుందో చూడమని. ఆ ప్రదేశంలో ఉంచటానికి బిల్డింగులులేక, వసతిలేకపోతే, అక్కడ ఆ ఆఫీసును ఉంచటానికి ఎట్లావీలవుతుంది? ఆజూరిస్‌డిక్షన్ ఏరియాలో ఇంకా సూటబుల్ ప్లేస్ ఏదైనా ఉంటే, యోచిస్తాము. అక్కడే దొరికితే అక్కడే ఉంచుతాము.

శ్రీ జి. కొండయ్యచౌదరి:- ఆఏరియాలో ఆఆఫీసుకు సరిపోయినటువంటి గవర్నమెంటు బిల్డింగ్స్ ఖాళీగాఉంటే, ఆప్రదేశంలోకి మార్చటానికి ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఎక్కడ ఉన్నవి?

శ్రీ జి. కొండయ్యచౌదరి:- చాలాచోట్ల అదే ఏరియాలో ఖాళీగా, గవర్నమెంటు బిల్డింగ్స్ ఉన్నవి.

మిస్టర్ స్పీకర్:- అవన్నీ details— కాబట్టి మీ ప్రశ్నను allow చేయటం లేదు.

### *TRANSFERS OF JUDICIAL OFFICERS.*

**276—**

**483 Q.— Sri S. Vemayya (Put by Sri V. Visweswara Rao):*

**Will the hon. Minister for Law be pleased to state:**

**whether there is any rule that a Judicial Magistrate or a Session Judge should not be retained at one place for a period of more than 2 years?**

*The Minister for Law (Sri G.Venkata Reddy Naidu)*

**No Sir. There is no such hard and fast rule.**

శ్రీ బసవమానయ్య:— ప్రభుత్వ అధికారులను మూడేళ్లకంటె ఎక్కువ ఉంచకూడదని రూల్సు ఉన్నవి రెండు సంవత్సరాలకు చేయాలని కోరారా? అది ఎంతవరకు ప్రభుత్వం ఆలోచిస్తుంది?

శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు:— మూడేళ్లలో ట్రాన్స్‌ఫరు చేయాలని ఎక్కడా రూలు లేదు.

### STUDY CAMP FOR MEMBERS OF PARLIAMENT

277—

*202 Q.— *Sri V. Visweswara Rao*

**Will the hon. Minister for Finance and Planning be pleased to state:**

**(a) whether it is fact that a Study Camp for Members of Parliament was held in Patancheru, Medak district;**

**(b) if so, the amount spent for the same; and**

**(c) the decision taken thereon?**

*The Minster for Finance nad Planning (Sri K. Brahmananda Reddy):*

**(a) Yes.**

**(b) Rs. 31,500/-**

**(c) In a study camp problems are discussed and solutions suggested but no formal decisions are taken.**

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— అధ్యక్షా, ఈ కేంప్‌ను వారంరోజులు నడపటానికి అక్కడ ఒక చిన్న సిటీని తయారుచేశారు. మనం అనేక గ్రామాలలో సౌకర్యాలు కలుగజేయమని ప్రభుత్వాన్ని కోరినపుడు, ఆ సౌకర్యాలు కలుగజేయటానికి ప్రభుత్వానికి అవకాశం లేనప్పుడు, ఒక చిన్న కేంప్‌ను నడపటానికి ఒక సిటీని తయారుచేయవలసిన అవసరం ఉన్నట్లుగా ప్రభుత్వం భావించిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అది కాదండి. ఒక స్టడీ కేంప్ నడుపుకోంటామని పార్లమెంట్ యొక్క కన్సల్టేటివ్ కమిటీ మెంబర్సు సజెస్ట్ చేశారు. మనం హోస్ట్ స్టేటుగా ఏర్పాట్లు చేశాము. అందులో శ్రీ విశ్వేశ్వరరావుగారు కూడా

పాల్గొన్నారు. దాంట్లో 28 మంది పార్లమెంటు మెంబర్సు, 25 మంది మన శాసన సభ్యులు, ఉద్యోగస్థులు పాల్గొని, అనేకమైనటువంటి కమ్యూనిటీ డెవలప్ మెంటు కార్యక్రమాల గురించి చర్చలు జరిపారు. దానిమైన మంచి అభిప్రాయాలు వెల్లడించారు ఆ కేంప్ చుట్టుప్రక్కల ప్రాంతాలు వెళ్లి తనిఖీ చేశారు. ఆ స్టడీ కేంప్ చాలా ఉపయోగపడిందని మనం అనుకొంటున్నాము. అక్కడ ఏమేమి జరిగిందీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఒక నోట్ తయారు చేశారు. ఆ సభ్యులకు ఆ నోట్ అందజేశారు. కాబట్టి దానివల్ల ఉపయోగం జరిగింది.

శ్రీ బసవమానయ్య - అధ్యక్షా, అక్కడ జరిగిన స్టడీ కేంప్ కు ఎం.ఎల్.ఏ లందరిని పిలవలేదు. అక్కడ చాలా బ్రహ్మాండంగా, దివ్యంగా జరిగింది. మేము అక్కడకు వెళ్లి ఉంటిమి. ఎం.ఎల్.ఏ లందరిని పిలవక, కొందరినే పిలిచారు. దానికి కారణం యేమిటి? అక్కడ బాగా జరిగింది. కొన్ని విషయాలు ప్రాక్టికల్ గా కూడ చూపించారు. అది చాలా అవసరమైన కార్యక్రమము కాబట్టి ఆ రిపోర్టు అందరికీ అందజేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- ఆ కేంప్ కు డెలిగేట్స్ను పిలిచారు.

మిస్టర్ స్పీకర్ :— డెలిగేట్స్ అంటే ఎవరు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— కన్సల్టేటివ్ కమిటీ సభ్యులను పిలిచారు.

శ్రీ బసవమానయ్య:- నేను కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడను కాను. కాని, నన్ను పిలిచారు. అందరిని ఎందుకు పిలవలేదు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- పట్టంచెరువుకు దగ్గర వుంది అందోలు. అందువల్ల వారిని పిలిచారు.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ:- ఎం.పి. స్టడీ కేంప్ వల్ల చాలా ఉపయోగం జరిగింది గాబట్టి అలాంటి స్టడీ కేంప్ ఎం.ఎల్.ఏ. లకుకూడ పెడతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- ఇప్పుడు ఆ ఆలోచన లేదండి.

శ్రీ రావి నారాయణరెడ్డి (భువనగిరి):-దీనికి 31 వేలు ఖర్చు అయినదని చెబుతున్నారు. ఈ ఖర్చు చాలా దుబారా అయినదని మా అభిప్రాయము. ఆవిధంగా ముందు జరగకుండా మంత్రిగారు చూస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- ఇది దుబారా ఏమీ కాదు. అక్కడ శెంట్స్ తీసుకురావలసి వచ్చింది. రోడ్స్ వేయవలసివచ్చింది. ఆ ఖర్చు దుబారా అని అనుకోవటము పొరపాటు.

శ్రీ పి. సుందరయ్య:- ప్రభుత్వం చాలా మితంగా ఖర్చు పెట్టిందని అనుకొంటున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- దుబారా కాదు, మితము కాదు న్యాయముగా ఖర్చుపెట్టింది అనుకొంటున్నాము.

శ్రీ పి. శ్రీరాములు (దుగ్గిరాల):- దానికి అయిన వ్యయం కేంద్రప్రభుత్వం భరించిందా? లేక మొత్తం రాష్ట్రప్రభుత్వమే భరించిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- మనం వారిని ఆహ్వానించామండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- వారు ఇచ్చిన రిపోర్టు చాలా ఉపయోగకరంగా ఉన్నదని అన్నారు, ఆ రిపోర్టును అందరికి అందజేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- సెంట్రల్ గవర్నమెంటువారి మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ వారు ఒక నోట్ తయారుచేసి "సమ్మరీ రికార్డ్ ఆఫ్ ది ప్రొసీడింగ్స్ ఆఫ్ ఎం. పి. స్టడీకేంప్ ఆన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎట్ పట్టం చెరువు" అని ఒక పేంప్లెట్ వేసి, అక్కడ participate చేసిన మెంబర్సుకు పంపించారు. వారు ఇంకా కొందరికి పంపించకపోతే, వారిని అడిగి కాపీలు తెప్పించి పంపిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- అప్పుడు ప్లానింగ్ మంత్రిగా ఉన్న శ్రీ బసవరాజుగారు ఆంధ్ర గవర్నమెంటు తరపున మొత్తమంతా ప్రకటిస్తామని చెప్పారు. ఆ proposal drop చేశారా? లేకపోతే వేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- అది ఏమిటో, ఎందుకు చెప్పారో, ఎప్పుడు చెప్పారో, ఏమి చెప్పారో, ఎవరు చెప్పారో నాకు తెలియదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- ఇలా camps జరగడంవల్ల, చుట్టు ప్రక్కల వాళ్లు చూడడంవల్ల చాల ఉపయోగం ఉన్నదని చెప్పారు. వాటిని చూడడం కొరకు ఈ పనులు జరిగేటటువంటి ప్రాంతాలకు M.L.As. ను batches గా పంపించడం కొరకు ప్రభుత్వం ఏమైన చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- రాబోయే ప్రశ్నలో అడిగితే బాగుంటుంది

*Srimathi Masooma Begum (Pathergatti)*. When is the next study camp to be held and who is going to be the host?

*Sri K. Brahmananda Reddy*:- Very possibly, some other State on the request of the Central Government.

### FACILITIES TO THE LEGISLTORS FOR WITNESSING THE DEVELOPMENT WORK.

278—

*428 Q.— *Sri K. Venkata Reddy (Nandipad)*:

**Will the hon. Minister for Finance and Planning be pleased to state:**

**whether any proposal is under cosideration of the Government to provide facilities to the Lagislators for witnessing the development work in progress in the State?**

*Sri K. Brahmananda Reddy:* **There is no such proposal under consideration now since there are standing orders to all concerned to offer neccessary facilities to legislators and others for seeing the development work. The leaders of all the political parties in the Assembly were informed by the former Minister (Planning) in June, 1957 to advise the members of the State Legislature who were interested in the Community Development and National Extension Service Programmes to constitute themselves into small teams of three members each to visit the Blocks and that the Block Development Officers concerned would take the teams in their jeeps and show them various developmental activities in the area.**

శ్రీ కె. వెంకటరెడ్డి:- ప్రభుత్వం ఖర్చుతో చూపిస్తారా అని నేను ప్రశ్న వేశాను. ఇక్కడ ప్రభుత్వంఖర్చు అని లేదు. చూపించడానికి అవకాశం

ఉన్నది. వీటికి మన రాష్ట్రంలో కొన్ని కోట్లు ఖర్చు పెడుతున్నాం అన్నారు. అదంతా మనం కాగితాలపైన చూస్తున్నాం గాని ఆ works ఏమిటో ప్రత్యక్షముగా చూడడంలేదు. శాసనసభ్యులకు ఆ works చూపిస్తే బాగుంటుంది కనుక ప్రభుత్వ ఖర్చుపైన చూపిస్తారా?

మిస్టర్ స్పీకర్ — Lecture యిస్తే నేను వారిని విననివ్వను మిమ్మల్ని అడగనివ్వను [శ్రీ బ్రహ్మానందరెడ్డిగారివైపు తిరిగి] మీరు జవాబు చెప్పవద్దు.

శ్రీ బసవమానయ్య :- ఎన్ని teams ఈవిధంగా చూడడానికి వెళ్లాయి? అసలు ఎవరయినా వెళ్లారా? ఒకరు పోవడానికి సౌకర్యం కల్గిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —శాసనసభ్యుల కోరికపైన వారికి ఆ అవకాశం కలుగజేశారు. పోవాలంటే— ముగ్గురు నలుగురు కలిసి పోయి చూడవచ్చు, వారి ఖర్చుతో పోవాలి వారి జీపులో కూర్చోపెట్టుకుని అక్కడ జరిగే కార్యక్రమాలను చూపిస్తారు

శ్రీ కె. వెంకటరెడ్డి:— ఆ block వరకు వెళ్లేవరకైనా ప్రభుత్వం ఖర్చు భరిస్తుందా?

మిస్టర్ స్పీకర్ :— లేదంటున్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) :— ఈ వార్త M.L.A. లకు అందజేసి సంవత్సరన్నర పైన అయినది. ఇట్లా teams గా ఏర్పడి వెళ్లడం అనేది జరగలేదు. Teams గా ఏర్పడే అవకాశం లేకనే వెళ్ళలేదనుకుంటాను. కాబట్టి individuals వెళ్ళినప్పటికి సౌకర్యం కలిగించేటట్లుగా orders పంపిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది సాధ్యం కాదు.

శ్రీ డి. కొండయ్యచౌదరి :— U.P., కేరళ మొదలగు రాష్ట్రాలలో members అందరు development works తనిఖీచేసి అందులో ఉన్నట్టి సాధకబాధకాలను విచారించడానికి అవకాశాలు కలుగచేసినట్లు paper లో వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- ఇతర రాష్ట్రాలలో ఉన్నదనేది మంత్రిగారు ఒప్పుకుంటారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి: ఇతర రాష్ట్రాలలో ఏమి ఉన్నదో, నాకు తెలియదు.

శ్రీ డి కొండయ్య చౌదరి - U.P. Government bus permits యిచ్చారు. ఇక్కడకూడ Assembly members కు bus permits ఇచ్చి local development works చూడడానికి ప్రభుత్వం అవకాశంకల్పిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- U.P. Government అయినా bus permits యివ్వదు. Bus permit లకు దీనికి సంబంధం ఏమిటి? (Interruption) Bus passes అంటే ఏదైన ఒక ప్రాంతం వెళ్ళి చూస్తామంటే D.S.P. లు వాళ్ళదగ్గర ఒక bus తీసుకొని పోవడానికి hire permit అని ఉంటుంది. అది తీసుకుని వెళ్లవచ్చు. లక్షణంగా వారి ఖర్చుతో ఎక్కడికైనా పోవచ్చు.

శ్రీ డి. కొండయ్య చౌదరి:- Government buses కు passes యిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:- అది ఆలోచించబడదు. అది అసాధ్యం అని అనుకున్నాం.

శ్రీ జి. నాగేశ్వరరావు:- Bus permit లు ఇవ్వకపోయినా స్థలుగురికి తక్కువ వెళ్లకూడదని ఉన్నది. Block లోకి వెళ్లిన తరువాత అయినా నలుగురు M.L.A. లు కూడదరే చాల అసాధ్యం అందుచేత ఒక్కొక్క member గాని లేక ఇద్దరు మెంబర్లు గాని వెళ్లడానికి అవకాశం ఇస్తే వారు అనుకున్న ఉద్దేశం నెరవేరుతుంది. చూడడంకూడ జరుగుతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి - నేను ఇందాకనే మనవి చేశాను- to constitute themselves into small teams of three members each to visit the Block and that the Block Development Officers concerned would take the teams in their jeeps and show them various developmental activities in the area— అని లేకపోతే Block Development Officer కు తిరగడమే సరిపోతుంది.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం రిజర్వుడు):- అధ్యక్షా, గత సత్తాన్నరు నాగార్జునసాగర్ ప్రాజెక్టును చూడడానికి వెళ్లాము తమ దయవలన. దేవ

లోకంలో ఉండి మొత్తం చూసివచ్చినట్లు జరిగింది. అలాగే శాసనసభ్యులకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చూడడానికి half rate టిక్కెట్లు అయినా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:- లేదండి. దేవలోకంలో కంటె భూలోకంలోనే బాగుంటుంది నాగార్జునసాగర్ లాంటి వాటికి పోవాలంటే గాని, లేక యింకేదైన ప్రత్యేక పరిస్థితులలో consession యివ్వాలంటే యివ్వవచ్చు దానికేమీ ఆక్షేపణ లేదు. ప్రతి శాసనసభ్యుడు individual గా వెడితే Block Development Officer jeep తీసుకుని attend కావాలి. దానివల్ల అక్కడి కార్యక్రమం కూడ కుంటుపడుతుంది. అందుకని ఒక team గా వెడితే సౌకర్యం కలుగజేస్తారు. అందరు శాసనసభ్యులు చూడాలనే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కూడ.

**Sri** *D. Gopal* **Rao** *(Jaggampeta)*:- Will the hon. Minister consider making these jeeps available on payment?

*Sri K. Brahmananda Reddy*:- The jeeps are not for hire. It is not a question of money. It is a question of convenience. We should also see that development work in the particular Block should not suffer. When members form themselves into a group, that can be arranged. But supposing an individual member wants to go and says: "I will pay Rs 5' and another man says: 'I will pay Rs 4'. So it is not a question of money alone. It is a question of convenience and such other things.

### *JEEPS OF BLOCK DEVELOPMENT OFFICERS.*

279—

*429 *Q.—Sri K. Venkata Reddy*:

Will the hon. Minister for Finance and Planning be pleased to state :

whether any proposal is under consideration of the Government to place Jeep Cars in the possession of the

Block Development Officers at the disposal of Legislators of the concerned constituencies for a week in the month for a tour in their constituencies ?

*Sri K. Brahmananda Reddy.* No, Sir.

EXTENSION OFFICERS IN COMMUNITY DEVELOPMENT BLOCKS.

80—

*623 *Q.—Sri Pragada Kotaiah (Put by Sri B. Apparao)*:
Will the hon. Minister for Finance and Planning be pleased to state :

the number of Extension Officers appointed in each Community Development Block and their functions ?

*Sri K. Brahmananda Reddy* 8 Extension Officers viz., one each for Agriculture, Animal Husbandry, Cooperation, Panchayats, Rural Industries and Rural Engineering (Overseer), Social Education, and programme for Women and Children are appointed in each Community Development Block.

A statement showing the functions of each Extension Officer is placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide L.A. Starred Question No. 623)

FUNCTIONS OF EXTENSION OFFICERS IN BLOCKS:

EXTENSION OFFICERS FOR AGRICULTURE:

The Extension Officer (Agriculture) has to educate the agriculturists in the use of improved seeds, fertilisers etc. He has also to teach the agriculturists in the following matters.

1. Preparing soil for sowing seeds.
2. Selecting the best seeds.
3. Establishing Model Farms for seeds and seedlings
4. Cultivating the crop for achieving best results.
5. Harvesting the crop with the least loss of grain.
6. Thrashing the grain with the least damage and loss of grain
7. Proper storage of grain.
8. Demonstration of improved agricultural and horticultural practices.
9. Popularising Japanese Method of cultivation and adopting other new techniques for the improvement of Agriculture.
10. Land reclamation and soil conservation
11. Green manuring and composting.

The Extension Officer (Agriculture) has also to demonstrate all new techniques to the villagers either in Government farm or in private land. The Village Level Worker attends to various matters relating Community Development but the Extension Officer (Agriculture) with his knowledge about the most recent research findings and the best and safe recommedations for various types of problems in villages, has to give practical advice and guide the Village Level Worker in his work. He has to tour for 20 days in a month.

*EXTENSION OFFICERS FOR ANIMAL HUSBANDRY.*

The Extenstion Officer for Animal Husbandry has to look after the problems of the villagers regarding their cattle wealth. He has to attend to the following activities.

1. Educate the villagers in the breeding and feeding practices of Livestock.
2. Help them in raising adequate fodder.
3. Attend to cattle diseases and educate the villagers in eradicating contagious diseases.
4. Propagate the breed of new variety of cattle and poultry.

He will be in charge of the Artificial Insemination Centre and poultry farm. He has to tour at least 20 days in a month

*EXTENSION OFFICER FOR CO-OPERATION.*

The Extension Officer for Cooperation has to spread the cooperative movement among the villagers in the block area and attend to the following activities.—

1. Educate the people regarding the benefits accruing from various cooperative societies which will help to raise their economic standards.
2. See that each village is covered by a society.
3. Enrole as many members as possible and see that every family is served by atleast one cooperative society.
4. See that Societies are registered in time and loans are distributed to the members in time.
5. Revive dormant cooperative societies.
6. Educate people regarding the benefits of Service Cooperative and Joint Farming.
7. See that loans are issued to the poor who may require loan for credit worthy purpose, if necessary, by persuading the rich to stand surety to such poor people.

He has to tour atleast 20 days in a month.

*EXTENSION SUPERVISOR—ENGINEERING.*

Extension Supervisors in blocks have to attend to the works programme under communications, buildings, minor irrigations and work under the technical guidance of the Executive Engineers or Divisional Engineers (Highways). They have to tour 20 days in a month and take all steps for the speedy execution of works in the block areas.

*EXTENSION OFFICER FOR PANCHAYATS.*

The Extension Officer for Panchayats discharges the functions of Deputy Panchayat Officer in the Block area. His main duties are as below:

1. To do propaganda by explaining the aims and provisions of the village Panchayats Act.
2. To submit constitution proposals.
3. To Improve the administration of Panchayats.
4. To see to the expeditious execution of works undertaken with the aid of the Government.
5. To help and guide the Panchayats in their day to day administration by visiting them frequently and explaining the provisions of the Act and the Rules made thereunder.
6. To assist the Panchayats in the preparation of administration reports, compilation of half-yearly accounts and drawing up budgets and maintenance of Demand Collection and Balance Statements.
7. To coordinate the activities of Panchayats and promote healthy cooperation among them to their mutual benefit.
8. To point out the irregularities in the administration of Panchayats.
9. To enquire into complaints in connection with the administration of Panchayats and submit reports of enquiry to the District Panchavat Officers.
10. To do any other duty which may, by any special or general order be assigned by the Government, Inspector General of Local Administration or Regional Inspector which may be prescribed by or in the Rules under the Act.
11. To submit the fortnightly diaries to the Divisional Panchayat Officer through the Block Development Officer concerned.

*EXTENSION OFFICERS FOR INDUSTRIES.*

The Extension Officer for Industries first studies the people, talks to them, gets ideas from them and makes them suggest new avenues of development. Next he surveys the whole block, beginning in the first instance with

a spot survey and initiation of some work in a village by the supply of necessary improved tools and implements. He starts Training-cum-production Centres where there are none. With his prescribed tour programme of 20 days in a month he stays sufficiently long in the villages to develop Small Scale and Cottage Industries. The following tasks are assigned to him:—

1. to increase production and income from the existing industry.
2. to select new industries for development.
3. to promote only such industries as are capable of survival.
4. to organise periodical exhibitions of finished goods manufactured in the Block.
5. To start training-cum-production centres.

SOCIAL EDUCATION ORGANISER.

The functions of Social Education Organiser are given below:—

1. Arrange programmes of participation by the rural population in the development programmes under the Community Projects and under the Five-year Plan.
2. a) Arrange educational programmes aimed at removal of illiteracy, promotion of health, and education as far as possible.

   b) Organise literacy classes and post-literacy work.

   c) Arrange training of teachers in literacy and post-literacy work.

   d) Organise examinations in literacy and citizenship subjects as and when prescribed.

3. a) Organise follow-up activities, with a view to prevent relapse into illiteracy and ignorance, through wall posting, local news bulletins, rural circulating libraries etc.

b) Distribute educational material such as charts, news letters, wall newspapers, pamphlets etc., through an organised literary service or otherwise where no such service exists.

4. a) Organise cultural and recreational activities such as folk dances, folk dramas, kathas, kirthans, bhajans, exhibitions and melas.

b) Utilise all opportunities of popular assemblies, such as fairs and festivals for propagating right ideals of citizenship and work through lectures, demonstrations etc.

c) Organise social types of physical welfare activities like, games, sports akharas etc.

5. a) Organise youth welfare, women's welfare and child welfare activities.

b) Organise youth, women and children in groups and clubs and to provide useful projects in which youths and women organisations could participate in furtherance of the programmes of Community Projects and the Five Year Plan.

c) Stimulate local leadership and utilise it where it exists; develop leadership and train people for leadership.

6. a) Maintain the mobile unit for arranging cinema shows.

b) Promote the use of audio-visual media through films, films strips, lantern slides, projection materials, posters, gramaphone records, exhibitions etc.

c) Arrange proper utilisation of Radio sets by organising Radio listening groups.

7. a) Correlate social education with primary and basic education and associate in their spread and improvement of standards.

   b) Extend services of the schools to theCommunity and thus link up the primary and basic education with social education.

8. Organise community Centres and gradually develop them as focal centres of social services and other amenities for the community.

9. Help in coordinating the activies of other departments and sections with the activities of Social Education,

10. Organise voluntary agencies in the rural areas at different levels for carrying out Social Education activities on self-help basis.

11. Maintain necessary records and registers, as directed from time to time.

12. Submit reports on the progress of Social Education and other activities entrusted to him.

13. Direct, supervise and control the work of Village Level Workers in the field of Social Education.

14. Organise office administration where .. separate office exists for him.

15. Carry out such other work as is entrusted to him from time to time.

*EXTENSION OFFICER FOR PROGRAMME FOR WOMEN AND CHILDREN. (MUKYA SEVIKAS).*

The following are briefly the functions of the Extension Officer for programme for Women and Children.

1. Starting of Mahila Mandals and Bhajan Mandals.
2. Organising literacy programmes.

3. i) Organising Home Improvement programme by demonstration methods and practical work and through home visits;
   ii) conducting occasional competition.
4. Introduction of some useful and simple craft.
5. Organising recreational cultural activities, such as puppet shows, dramas, films shows, exhibitions, musical programme etc.
6. Educating public opinion especially that of mothers in recognising the need for education for girls.
7. Removal of social disabilities-women from scheduled castes and backward classes should be encouraged to join mahila mandals and other women's programmes
8. Evolving simple labour saving devices for the village homes which are within the means of an average village family.
9. Organising short training courses, preferably camps, to train local leaders.
10. Conducting systematic talks, and demonstrations on health, family planning, mother and child care etc, by Health Visitors, Midwife and Auxiliary nurses.

*CIVIL AMENITIES IN NALLAKUNTA EAST LOCALITY (HYDERABAD CITY)*

**280-A—**

*S.N. Q. No. 1249-J. Srimati A. Kamala Devi (Aler)*:—

Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) Whether it is a fact that the residents of Nallakunta East Locality (Hyderabad City) have submitted a

petition to the Hon'ble Minister for Local Administration on 19-3-1958 for providfing the following urgent civic amentities:

i) for the formation of a moram road and closure of water ditches that exist in the proposed road;

ii) provision of street lights; and

iii) removal of municipal dump where even night soil is being dumped, from the existing place to a remote corner of the city; and

(b) if so, the action taken thereon; and

(c) if not, the reasons therefore ?

*Sri D. Sanjeevayya:*-(a) Yes. A petition dated 13-3-1958 (and not dated 19-3-1958) from N. Venkateswara Rao on behalf of the residents of Nallakunta East was received by the Government on 24-3-1958.

(b) As it is the primary responsibility of the Hyderabad Minicipal Corporation to provide the amenities referred to in the Legislative Assembly Question, a copy of the petition dated 13-3-1958 together with its enclosure was communicated to the Commissioner, Municipal Corporation, Hyderabad on 7-4-1958 for taking necessary action.

(c) Does not arise.

శ్రీమతి ఏ. కమలాదేవి:—Minister గారికి application ఇచ్చి కూడ సంవత్సరమున్నర అవుతుంది. ఇంతవరకు కమిషనర్ గారు ఏ చర్య తీసుకో లేదు. Commissioner గారికికూడ ఆ locality వాళ్లు application ఇచ్చారు. ఈ పనులన్నీ వెంటనే చేయడానికి ప్రభుత్వం ఆజ్ఞ యిచ్చెదరా?

శ్రీ డి. సంజీవయ్య:—మళ్లీ కావలసి వస్తే commissioner గారికి వ్రాస్తాము. ఆ రోజే పంపించాను. దానిమీద ఇంకా చర్య తీసుకోలేదని చెపుతున్నారు. ఏమి చర్య తీసుకున్నారో, తీసుకోక పోయినట్లయితే ఎందుకు తీసుకోలేదో దర్యాప్తు చేస్తాము.

శ్రీమతి ఏ. కమలాదేవి — Municipal towns మార్చేందుకు అల స్యం కావచ్చు. అక్కడ night soil వేస్తున్నారు. కనీసం చర్యతీసుకునేంత వరకైనా night soil వేయకుండా వెంటనే, ఈ రోజు నుంచే మార్పించెదరా?

శ్రీ డి. సంజీవయ్య.— ఈ రోజు అని చెప్పలేను గాని, అది నిజంగా చాల అసహ్యకరమైనటువంటిది. ప్రజారోగ్యానికి కూడ భంగకరంగా ఉంటుంది. ఈ రోజు వారికి telephone ద్వారా అయినా తెలియజేస్తాను. ఒకటి, రెండు రోజులలో జరుగుతుందని ఆశిస్తున్నాను.

శ్రీమతి ఏ. కమలాదేవి — అక్కడ వీధి దీపాలు లేకపోవడం వలన దొంగతనాలు జరుగుతున్నట్లు application లో ఉంది అనుకుంటాను. కనుక వెంటనే అక్కడ lights అయినా ఏర్పాటు చేస్తారా?

శ్రీ డి. సంజీవయ్య — Street lights మొదలయిన మిగతా విష యాలన్నీ ఉన్నాయి. వాటన్నింటి గురించి కూడా చెబుతాము. వారు ప్రధానంగా చెప్పినట్లు night soil అక్కడ dump చేయడం మంచిది కాదు. దాని విషయంలో శీఘ్రంగా చర్య తీసుకోమని అదేవిధంగా మిగతా విషయాలు కూడా చూడమని చెబుతాను

మిస్టర్ స్పీకర్:— ప్రశ్నోత్తరములు ముగిసినవి.